

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 4 ఆగస్టు 2025

పేజీలు 10

# కాటు వేస్తున్న కాలనాగులు

## ఫైనాన్స్ జలగలు

- రోజుకు రూ.100కి 5నుండి 10రూ.ల వడ్డీ వసూలు
- ఏటా రూ. కోట్లల్లో అనాధికార వడ్డీ వ్యాపారం
- బాధితులు చిన్న వ్యాపారులు, రైతులు
- వడ్డీ వ్యాపారుల వేధింపులు
- జీవితాలను బలి తీసుకుంటున్న ప్రైవేటు అప్పులు
- చోద్యం చూస్తున్న ఆదాయపు పన్ను శాఖ

జలగలు. ఈ పేరు తెలియని వారు ఉండరు. జీవించి ఉన్న జంతువు రక్తాన్ని పీల్చడమే వీటి పని. సాధారణంగా చెరువులు, వంకలు, మడుగుల్లో నివసించే జలగలు ఎప్పుడైనా మనం అందులోకి దిగితే.. మన కాళ్లకు తగులుకొని మన రక్తాన్ని పీల్చేసి.. అవి మనుగుడు సాగిస్తాయి.. సరిగ్గా అలాంటి పరిస్థితి చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పాటు వి.కోట నెలకొంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి వలవేసి.. అప్పులిచ్చి.. అధిక వడ్డీల పేరుతో వారి రక్తాన్ని పీల్చివేసి.. వారి జీవితాన్ని.. చిందర వందర చేసే జలగలు పలమనేరు నియోజకవర్గం పాటు వి.కోటలో ఉన్నాయి. ఆదాయపు పన్నుల శాఖ అధికారులు వి.కోటలో ఉంటున్న ఇలాంటి వారి గురించి పట్టించుకున్న పాపాన ఏనాడు పోలేదనే విమర్శలు ఉన్నాయి. మొత్తంగా చూస్తే వి.కోటలో అనాధికార ఫైనాన్స్ వడ్డీవ్యాపారులు పడగలు విప్పి చిరు వ్యాపారాలను రైతులను అప్పుల ఊబిల దింపి సకాలంలో వారి చెల్లించలేకపోతే వేధించి వారి జీవితాలను బలి తీసుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి.

వి.కోట, మేజర్‌న్యూస్...


వివరాలు 4లో..



బాలసాహిత్యం నేటి సమాజానికి

## అత్యవసరం

5లో..



# అతీ గతీలేని కార్పొరేషన్ రుణాలు..?

- కార్పొరేషన్ రుణాలు ఇస్తారా.. ఇవ్వరా గోవిందా...?
- యూనిట్లు ఇస్తే ఒట్టు
- ఊదరగొట్టి ఉసూరుమనిపించారు
- మూడు నెలలైనా దిక్కూమొక్కూ లేదు
- సబ్సిడీపై చేతులెత్తేసిన సర్కార్
- దరఖాస్తుదారుల ఎదురుచూపులు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రాయితీ రుణాలతో స్వయం ఉపాధికి పెద్దపీట వేస్తామని కూటమి సర్కార్ చెప్పిన మాటలు నీటిమీద రాతలుగానే మిగిలిపోయాయి. రూ.1 లక్ష , రూ.2 లక్షలు, రూ.3 లక్షలు రుణాలిస్తాంమని, సగం సబ్సిడీ అని, మిగిలిన సగం బ్యాంక్ ఋణమని చంద్రబాబు, పవన్ కల్యాణ్ గొప్పగా చెప్పారు . బీసీ, ఎస్సీ, కాపు సామాజికవర్గాలకు రుణాలో రుణాలంటూ దండోరా వేసి మరీ ప్రచారం చేశారు. మంత్రుల నుంచి ద్వితీయ శ్రేణి నేతల వరకూ చేసిన హంగామా అంతా ఇంతా కాదు. దరఖాస్తు చేసుకోవడమే తరువాయి అందరికీ సబ్సిడీ రుణాలంటూ ఊదరగొట్టారు. మాయ మాటలతో జనాన్ని నమ్మించిన చంద్రబాబు గద్దెనెక్కారు. తరువాత ఎప్పటి మాదిరిగానే నిలువునా ముంచేశారు. దరఖాస్తు చేసి

మిగతా 5లో..



8లో..

తిరుమలలో ఏఐ అమలుపై

టీటీడీ మాజీ ఈఓ, మాజీ సీఎస్

## కీలక వ్యాఖ్యలు









## కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు
# రాజ్యాంగ పరిరక్షణ మహా పాదయాత్ర

- జెండా ఊపి యాత్రను ప్రారంభించిన కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్
- రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన ఎస్సీ ఉద్యోగులు, దళిత సంఘాల నాయకులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు... రాజ్యాంగ పరిరక్షణ మహా పాదయాత్రను ఆదివారం కుప్పంలో ప్రారంభించారు. ఈ యాత్రను కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ జెండా ఊపి ప్రారంభించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎస్సీ ఉద్యోగులు, దళిత సంఘాల నాయకులు కుప్పంకు భారీగా తరలివచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం మానవ హక్కుల పరిరక్షణ కోసం కుప్పం నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టామని వారు తెలిపారు. కుప్పం నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు కొనసాగనుందన్నారు. కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ మాట్లాడుతూ దళితులందరూ కన్నీటితో ఉన్నారు, కష్టాల్లో ఉన్నారు, ఎప్పుడూ కనపడని ఆందోళన నేడు ఎస్సీల్లో కనిపిస్తోంది. ముఖ్యంగా టీటీడీలో అంటరానితనం స్పష్టంగా కనిపిస్తోంది. అన్యమతం పేరుతో ఒక నిరుపేద ఎస్సీ మహిళను ఉద్యోగం నుంచి తీసివేయడం దారుణమన్నారు. ఎస్సీ మాల ఉద్యోగులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ బాబు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్, చెన్నకేశవులు మాట్లాడుతూ, బిజెపి పాలనలో భారత రాజ్యాంగానికి పెను ముప్పు ఏర్పడిందన్నారు. దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయిందన్నారు. ప్రశ్నించిన ప్రతి ఒక్కరి పై కేసులు పెట్టి, జైల్లో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా సాగుతున్న పాదయాత్రకు అన్ని పార్టీల్లోని మాల ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు సంఘీభావం ప్రకటించి మహాపాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్ బాబు, యమలా సుదర్శన్, అన్నవరపు కిషోర్, చెన్నకేశవులు, కులాయప్ప, మహానంది. వెంకటే, దుగ్గాని జయరాం, ప్రకాష్, తాళ్లపాక దాము తదితరులు పాల్గొన్నారు.

## 11 వ ఆడి కృత్తిక ఉత్సవంకు ఆహ్వానం



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని పాత పేట, కమత మూర్ క్రాస్ బైపాస్ రోడ్డులో నెలకొనియుండు శ్రీ ప్రసన్న బాల సుబ్రమణ్య స్వామి దేవస్థానం 11వ ఆడికృత్తిక ఉత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, కడ అడ్వైజర్, రాజ్ కుమార్ ఆదివారం ఆహ్వాన పత్రికను అందించారు.ఆగస్టు 16వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు శ్రీ బాలసుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక అభిషేకంతో పాటు విశేష పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు పైన అన్నదానం సాయంత్రం పుష్పల్లిక, భానువేడుకలు, పలకవాద్యం, పంబ వాద్యము, కోలాటాలు, సేవగాండ్లట తదితర కార్యక్రమాలను అతి వైభవంగా నిర్వహించినట్లు శ్రీ బాలసుబ్రమణ్య స్వామి వారి సేవా సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి గంగమ్మ దేవస్థానం డైరెక్టర్ వినయ్, ఎన్.బి.కె సురేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్య స్వామి ఆలయంలో రేకుల ఏర్పాటు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో గోపురం వద్ద నూతనంగా రేకుల షెడ్డును మాజీ అధ్యక్షులు కేశవరెడ్డి వారి కుటుంబ సభ్యులు దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

## ఆగస్టు 5 న పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం పాలిటెక్నిక్ కోర్సులకు ఈ నెల ఆగస్టు 5 వ తేదిన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సుధాకర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. 10 వ తరగతి పూర్తయిన విద్యార్థులు అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సివిల్, ఎం ఈ సి, ఈసీఈ, ఇఇఇ మరియు సిఎస్ఇ లకు అడ్మిషన్లు జరుగుతాయి అని చెప్పారు. అభ్యర్థులు పదవ తరగతి ధ్రువీకరణ పత్రాలతో పాటు,4 నుంచి 10 వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, టి సి, కుల ధ్రువీకరణ పత్రమును తీసుకోరావాలని కోరారు. మరింత సమాచారం కొరకు 9542423396 కు సంప్రదించాలని తెలిపారు.

## సిబిఎన్ మెచ్చిన తెదేపా ఆణిముత్యాలపైనే తప్పుడు కేసు నమోదు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం అన్నూరు పంచాయతీ అల్లాగుంట గ్రామానికి చెందిన 43 సంవత్సరాల తెలుగుదేశ పార్టీ కరుడుగట్టిన సీనియర్ కార్యకర్త నాయకుడు వడియంగాడు దానివేలు మరియు తన కుమారుడు ఐ.టి.డి.పి కార్వేటినగరం మండలం ప్రెసిడెంట్ ఎంటెక్ రవీంద్ర కుమార్ లపై వైసిపి కోవర్టులు ఎమ్మెల్యే పేరు వాడుకొని 126(2) 115(2) (5) తప్పుడు కేసు నమోదు చేయించారని వీటిని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. వీటిని మా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేము విశ్వసించే దేవుడే చెప్పినా పార్టీ మారమని ఎన్ని ఇబ్బందులు సృష్టించిన ఎదుర్కొని ఈసారి పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఇలా మాపైన తప్పుడు కేసులు పెట్టడం చాలా బాధాకరమని ఇది ఇలాగే వదిలితే వైసిపి కోవర్టు వల్ల నిజమైన పార్టీ కార్యకర్తల మనోభావాలు ఆత్మగౌరవం దెబ్బతీస్తుందని పార్టీకి నష్టం కలుగుతుందని తెలిపారు. కావున వీటి పై క్వాష్ పిటిషన్ వేసి చట్టపరంగా న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.

## బోయకొండ గంగమ్మ ఆలయంలో విశేష పూజలు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారు విశేష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణ మాసంలో ఆదివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు.

# నైతిక భారతం గురువుతోనే సాధ్యం

- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాజీ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి
- ఉపాధ్యాయ రంగానికి హమీద్ భాష సేవలు ఆదర్శనీయం



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** సాంకేతికత ముసుగులో పతనమతున్న నైతిక విలువలను పెంపొందించి నైతిక భారత నిర్మాణం గురువులకే సాధ్యమవుతుంది అని సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ పేర్కొన్నారు. హిందూ ముస్లిం కళ్యాణ మండపంలో ఆదివారం ఎస్ టి యు రాష్ట్ర నాయకులు దంకా హమీద్ భాష పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థుల్లో సామాజిక సృజనాత్మక నైతిక విలువలు పెంచడం ఆవేదన కలిగిస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా ఐఐటీలో చదివే మేధావులైన విద్యార్థుల్లో సైతం ఆత్మహత్యలకు పాల్పడడం సోచనీయమన్నారు. గురువులకు నిలయమైన కార్వేటి నగరం లో ఎస్ టి యు ఉద్యమ నాయకుడు దంక హమీద్ భాష ఉపాధ్యాయ మేధావి వర్గానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్ టి యు ఉద్యమానికి కార్వేటినగరం ఊపిరి పోసిందన్నారు. సామాజిక సేవలో చేపట్టడం డీఎస్సీలో ఉచిత శిక్షణ ఇవ్వడం ఎస్టీ ఉద్యమానికి కార్వేటినగరం పట్టుగా నిలిచిందన్నారు. ఎస్టి ఉద్యమానికి కార్వేటినగరం పట్టుగా నిలిచిందన్నారు. వివిధ మండలానికి వచ్చిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దంకా హమీద్ భాష సేవలు మరువలేవని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు, ఏ ఐ ఎస్ ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి, ఎస్ టి యు రాష్ట్ర కార్యదర్శి హేమచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దర్శించు కున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల తెలంగాణ ఎమ్మెల్యే కమలాకర్ మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో అందిస్తున్న ప్రసాదాలు చాలా శుచిగా, రుచిగా ఉన్నాయని తెలిపారు. స్వామి వారి పవిత్రతను పెంచేలా ప్రసాదాలలో నాణ్యత ఉందని కొనియాడారు. కరీంనగర్ లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం నిర్మాణం కోసం 10 ఎకరాల భూమి అప్పటి సీఎం కేసీఆర్ కేటాయించా రని అన్నారు. ఆ స్థలం టీటీడీ పేరు మీదుగా బదిలీ చేసి ఆలయ నిర్మాణానికి టెండర్లకు కూడా ఆహ్వానం పలికారని తెలిపారు. కానీ గత రెండేళ్లుగా పనులు మాత్రం ప్రారంభం కాలేదని చెప్పారు. ఈ అంశంపై త్వరలోనే ఏపీ ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు.

## ఖాజీపేట సెక్షన్‌లో 9 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం

- ఒక స్మగ్లర్ అరెస్టు, కారు స్వాధీనం



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** కడప జిల్లా ఖాజీపేట సమీపంలో ఒక ఎర్రచందనం స్మగ్లర్ ను అరెస్టు చేయడంతో పాటు, అతని వద్ద నుంచి 9ఎర్రచందనం దుంగలు, స్మగ్లింగ్ కు ఉపయోగించిన కారును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ ఎస్ ఐ మురళీధర్ రెడ్డి టీమ్ స్థానిక ఎఫ్బీఓ లింగా నాయక్ తో కలిసి శనివారం రాత్రి నుంచి ఖాజీపేట పరిధిలో కూంబింగ్ చేపట్టారు. పత్తూరు సమాధులు చేరుకునే సరికి ఒక కారులో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టే సమయానికి వారు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతని నుంచి 9ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. అతనిని దుంగలతో పాటు, తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యం రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 5 నుంచి 7వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో
# పవిత్రోత్సవాలు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఆగస్టు 4న అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు తిరుమలలో 15–16 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఆలయంలోని సంపంగి ప్రాకారంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఆగస్టు 5న పవిత్రాల ప్రతిష్ఠ, ఆగస్టు 6న పవిత్ర సమర్పణ, ఆగస్టు 7న పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

### ఆర్జితసేవలు రద్దు..

పవిత్రోత్సవాల్లో ఆగస్టు 4న అంకురార్పణ కారణంగా సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. ఆగస్టు 5న అష్టదళ పాద పద్మారాధన సేవ, ఆగస్టు 7న తిరుప్పావడ సేవ పాటు పాటు ఆగస్టు 5 నుండి 7వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

## ఎమ్మెల్సీకి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ సందర్భంగా టీడీపీ నాయకులు ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కడ పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్, మాజీ ఎంపిటిసి ఉమాపతి నాయుడులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ సృష్టిలో రక్త సంబంధం లేకుండా మనకోసం ఆలోచించే బంధం ఏదైనా ఉంది అంటే అది స్నేహబంధం ఒక్కటి మాత్రమే ఉందని వారు పేర్కొన్నారు.



## గో సంరక్షణ పథకానికి రూ.51వేలు విరాళం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం ఆధ్వర్యంలో నడపబడుతున్న గో సంరక్షణ పథకానికి దాత రూ 51 వేలను విరాళంగా అందించారు. ఈ మేరకు ఆదివారం ఆలయంలో ఈఓ ఉపకమిషనర్ ఏకాంబరంకు దాతలు కృష్ణగిరికి చెందిన అరుణ్ కుమార్ మౌనికలు నగదును అందించారు. వీరికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అధికార, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.



## 6 నుండి వేణుగోపాలస్వామివారి తెప్పోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారి ఆలయంలో ఆగస్టు 6 నుండి 8వ తేదీ వరకు తెప్పోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా మొదటి రోజు ఆగష్టు 6న శ్రీసీతాలక్ష్మణ సమేత కోదండ రామస్వామివారు, ఆగష్టు 7, 8వ తేదీల్లో రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8గంటల వరకు తెప్పలపై విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఈ మూడు రోజుల పాటు ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## పరశురామేశ్వర స్వామికి వెండి సామగ్రి విరాళం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుడిమల్లం ఆనందవల్లి సమేత శ్రీ పరుశురామేశ్వర స్వామి ఆలయంనకు వేలూరు విట్ కాలేజీ కుటుంబ సభ్యులు విచ్చేశారు. స్వామికి వెండి. కలుశం బిందులు రెండు, చిన్న సైజు కలుశం చెంబు ఒకటి, మొత్తం మూడు చెంబులు విరాళం ఇచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ కార్యనిర్వాహణాధికారి రామచంద్ర రెడ్డి. ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు స్వాగతం పలికి, స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం ఆలయ వేద పండితులు చేత ఆశీర్వచనం చేయించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలును అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్లం గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు. సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేని కలసిన పలు మండలాల నాయకులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని పలు మండలాల నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌ను కలసి తమ సమస్యలు వివరించారు. ఆదివారం ఎమ్మెల్యే తన నివాసానికి వచ్చిన పలు మండలాల నాయకుల నుంచి సమస్యలువిని పరిష్కారంకై అధికారులకు వివరించారు. వాకాడు మండలం తీరప్రాంతాలైన పూడి రాయి దొరువు, వైట్ కుప్పం ప్రాంతాల ప్రజలు ఎంఎల్ఏ నివాసం నందు కలసి మా ప్రాంతాలకు సరైన రోడ్ మార్గం లేదని తెలపగా, ఎన్నికల ప్రచారంలో ఆ ప్రాంతాలను పర్యటించానని రోడ్ల పరిస్థితి చూశానని, ఇపుడు మీ గ్రామాలకు దాదాపుగా 1 కోటి రూపాయల అంచనాలతో నిధులు మంజూ రు చేయమని ప్రభుత్వానికి తెలిపి ఉన్నానని త్వరలో మీ గ్రామాలకు రోడ్లు వేస్తానని భరోసా కల్పించారు. కోట మండలం చిట్టేడు పిఎసిఎస్ ఛైర్మెన్ ప్రమాణస్వీకారానికి వచ్చి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌ని వారి నివాసంలో కలసి పర్సన్ ఇన్‌చార్జ్ చాపల శ్రీనివాసులు ఆహ్వానించారు. ఆయన వెంట మండల నాయకులు ఎమ్మెల్యేని కలశారు. అనంతరం చెన్నూరు గ్రామ దేవత కటాలమ్మ



దేవస్థానం నందు జరుగుతున్న పొంగల్లు కార్యక్రమంలో పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మెన్ తానంకి నానాజీతో కలసి ఎంఎల్ఏ పాల్గొన్నారు. అనంతరం గూడూరు పట్టణం సాయిబాబా గుడి దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన ద్విచక్రవాహన షోరూమ్‌ను ప్రారంభించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పర్సన్ ఇన్‌చార్జ్‌గా "కొండా" ఇంట సంబరాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు పిఎసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ పనపతి సంఘం) పర్సన్ ఇన్‌చార్జ్‌గా కొండా రామచంద్రారెడ్డి నియామకంతో చిల్లకూరులో సంబరాలు అంబరాన్నంటాయి. ప్రభుత్వం తాజాగ ఇచ్చిన ఉత్తర్వుల్లో చిల్లకూరు పిఎసిఎస్‌కు త్రీమెన్ కమిటీని ప్రకటించారు. చిల్లకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు రైతు నాయకులు కొండా రామచంద్రారెడ్డిని పర్సన్ ఇన్‌చార్జ్‌గా ప్రకటించారు. దీంతో కొండా రామచంద్రారెడ్డి ఇంట్లో చిల్లకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కేక్‌కట్ చేసి సబంరాలు చేసుకున్నారు. పర్సన్ ఇన్‌చార్జ్‌గా ఎన్నికైన రామంద్రారెడ్డి తనను ఎంపిక చేసిన ఎంఎల్ఏ డాక్టర్ సునీల్‌కుమార్, తెలుగుదేశం నాయకులు తానంకి నానాజీలకు ధన్యవాదాలు తెలిపారు. పిఎసిఎస్ పర్సన్ ఇనాచార్జ్‌గా ఎంపికైన రామచంద్రారెడ్డి పెంచలకోన నంరసింహస్వామి ట్రస్ట్ బోర్డు మాజి ఛైర్మెన్ తానంకి నానాజిని కలసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మెన్ చిల్లకూరు నీరజమ్మ పట్టాభిరెడ్డి, రాజేంద్ర, దాసరి రాము, మాజి సర్పంచ్ రామ్మూర్తి, శివ, తెలుగుదేశం నాయకులు అభినందనలు తెలియజేశారు.

## సమష్టి కృషితో పార్టీని మరింత బలోపేతం చేద్దాం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** సమిష్టి కృషితో వైకాపాను మరింత బలోపేతం చేద్దామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పందిళ్ళపల్లి ఆమెని గుంట పనికిదొన పంచాయతీలకు చెందిన వైకాపా కమిటీలను ఏర్పాటు చేశారు. నాగభూషణ రెడ్డి ప్రసంగిస్తూ బాబు షూరిటీ మోసం గ్యారంటీని ప్రతి పల్లెలోని ఇంటింటికి వెళ్లి ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేయాలన్నారు. అందరం సంఘటితమై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల ఆశయాలను నెరవేర్చుదామని అన్నారు. అనంతరం వైకాపాకు చెందిన మహిళ విద్యార్థి యువజన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీల బాధ్యతలు విధివిధానాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రుక్మిణమ్మ, సుధాకర్ రెడ్డి, జంగాలపల్లి రమణ, అనుప్రియ, తోటకూరపల్లి కుమార్ రాజా, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీదేవి బాబు, మల్లీశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, రవి చంద్రారెడ్డి, మంజునాథ్, సాదిక్ భాష, షంషీర్, కురపల్లి విజయ్, శెట్టిపేట శంకర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాకాడులో కార్డెన్ అండ్ సెర్చ్

**వాకాడు, మేజర్‌న్యూస్:** పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రమైన వాకాడు లో ఎస్సై నాగబాబు తన పోలీస్ సిబ్బందితో ఇంటి ఇంటికి తిరిగి ద్విచక్ర వాహనాలను సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై నాగబాబు మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు కార్డెన్ అండ్ సర్చ్ కార్యక్రమము ద్వారా వాకాడు లోని ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకుని సరైన పత్రాలు లేని ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం పరుచుకున్ని స్టేషన్లో పెట్టామన్నారు. ముఖ్యంగా ప్రతి ద్విచక్ర వాహనాన్ని మాదగ ద్రవ్యాలు ఉంటాయని క్షుణ్ణంగా పరిశీలించామన్నారు, ఈ సెర్చ్‌లో వాకాడు ఎస్సై నాగబాబుతో పాటు, చిట్టమూరు ఎస్ఐ బలరామయ్య, వాకాడు, కోట, చిట్టమూరు మండలాల పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.




PUBLIC NOTICE
(Under Section 102 (1) & (2) of the insolvency Bankruptcy Code, 2016)
FOR THE ATTENTION OF THE CREDITORS OF S.KANNIAH REDDY, PERSONAL GUARANTOR OF M/S. SHRUTHI MILK PRODUCTS PRIVATE LIMITED

| RELEVANT PARTICULARS | | |
|---|---|---|
| 1 | Name of Personal Guarantor | S.KANNIAH REDDY |
| 2 | Address of the registered office/ principal office / Residence of PG | **Residential:** 4,2198/1, Chennai Bangalore Bye pass Road, Iruvaram Post, Opp Police Training Centre, Vtc Jangala Palle Po, Iruvaram District, Chittoor, Andhra Pradesh -517128 **Business:** 18 Vellalar Street Ambattur, Chennai, Tamil Nadu, India, 600058 |
| 3 | Details of Corporate Debtor where the guarantor had given guarantee | SHRUTHI MILK PRODUCTS PRIVATE LIMITED CIN No: U15200TN2008PTC066681 Reg Office Address: 18 Vellalar Street, Ambattur, Chennai, Tamil Nadu, India, 600058 |
| 4 | Details of Order Admitting the Application | CP(IB)/138(CHE)/2024 order dated 24/07/2025. |
| 5 | Particulars of the Resolution Professional with whom the claims are to be registered; | **Anuradha Jayaraman** Registration No: IPA-001/IP- P-02697/2022-2023/14169 |
| 6 | Address and e-mail Id of the resolution professional, as registered with the Board | AJ 110, 10th Main Road, Shanthi colony, Anna nagar, Chennai -600040 E mail id:ca.anuradhajayaraman@gmail.com |
| 7 | Address and e-mail to be used for correspondence with the resolution professional | AJ 110, 10th Main Road, Shanthi colony, Anna Nagar, Chennai -600040 E mail id: anuradhajayaramanip@gmail.com |
| 8 | Last date for submission of claims | **24th Aug 2025** |

Notice is hereby given that the National Company Law Tribunal, Chennai Bench, has ordered the commencement of a Personal insolvency resolution process against Mr. S.KANNIAH REDDY (Personal Guarantor of M/s. SHRUTHI MILK PRODUCTS PRIVATE LIMITED) on 24.07.2025. The creditors of Mr. S.KANNIAH REDDY (Personal Guarantor of M/s. SHRUTHI MILK PRODUCTS PRIVATE LIMITED), are hereby called upon to submit their claims with proof on or before 24/08/2025 to the resolution professional at the address mentioned against entry No. 7. The creditors shall submit their claims with proof by electronic means or by post. Submission of false and/or misleading proofs of claim shall attract penalties.

Date : 03.08.2025
Place : Chennai

**Anuradha Jayaraman**
Resolution Professional
IPA-001/IP- P-02697/2022-2023/14169



PUBLIC NOTICE
(Under Section 102 (1) & (2) of the insolvency Bankruptcy Code, 2016)
FOR THE ATTENTION OF THE CREDITORS OF YAMUNA KANNIAH REDDY, PERSONAL GUARANTOR OF M/S. SHRUTHI MILK PRODUCTS PRIVATE LIMITED

| RELEVANT PARTICULARS | | |
|---|---|---|
| 1 | Name of Personal Guarantor | YAMUNA KANNIAH REDDY |
| 2 | Address of the registered office/ principal office / Residence of PG | **Residential:** 4,2198/1, Chennai Bangalore Bye pass Road, Iruvaram Post, Opp Police Training Centre, Vtc Jangala Palle Po, Iruvaram District, Chittoor, Andhra Pradesh -517128 **Business:** 18 Vellalar Street Ambattur, Chennai, Tamil Nadu, India, 600058 |
| 3 | Details of Corporate Debtor where the guarantor had given guarantee | SHRUTHI MILK PRODUCTS PRIVATE LIMITED CIN No: U15200TN2008PTC066681 Reg Office Address: 18 Vellalar Street, Ambattur, Chennai, Tamil Nadu, India, 600058 |
| 4 | Details of Order Admitting the Application | CP(IB)/139(CHE)/2024 order dated 24/07/2025. |
| 5 | Particulars of the Resolution Professional with whom the claims are to be registered; | **Anuradha Jayaraman** Registration No: IPA-001/IP- P-02697/2022-2023/14169 |
| 6 | Address and e-mail Id of the resolution professional, as registered with the Board | AJ 110, 10th Main Road, Shanthi colony, Anna nagar, Chennai -600040 E mail id:ca.anuradhajayaraman@gmail.com |
| 7 | Address and e-mail to be used for correspondence with the resolution professional | AJ 110, 10th Main Road, Shanthi colony, Anna Nagar, Chennai -600040 E mail id: anuradhajayaramanip@gmail.com |
| 8 | Last date for submission of claims | **24th Aug 2025** |

Notice is hereby given that the National Company Law Tribunal, Chennai Bench, has ordered the commencement of a Personal insolvency resolution process against Mrs YAMUNA KANNIAH REDDY (Personal Guarantor of M/s. SHRUTHI MILK PRODUCTS PRIVATE LIMITED) on 24.07.2025. The creditors of Mrs. YAMUNA KANNIAH REDDY (Personal Guarantor of M/s. SHRUTHI MILK PRODUCTS PRIVATE LIMITED), are hereby called upon to submit their claims with proof on or before 24/08/2025 to the resolution professional at the address mentioned against entry No. 7. The creditors shall submit their claims with proof by electronic means or by post. Submission of false and/or misleading proofs of claim shall attract penalties.

Date : 03.08.2025
Place : Chennai

**Anuradha Jayaraman**
Resolution Professional
IPA-001/IP- P-02697/2022-2023/14169

# కాటు వేస్తున్న కాలనాగులు... ఫైనాన్స్ జలగలు

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట పట్టణంలో అనేక కుటుంబాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఒక తీవ్రమైన సమస్య ఉంది. అధిక వడ్డీలకు ఇచ్చే ప్రైవేటు-అప్పులు (హై ఇంట్రెస్ట్ ప్రైవేట్‌లోన్స్) బ్యాంకులు, సహకార సంఘాల ద్వారా రుణాలు పొందడం కష్టంగా మారడంతో నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు, చిన్న వ్యాపారులు, చివరకు రైతులు కూడా ప్రైవేటు-వ్యక్తులు వద్ద అధిక వడ్డీలు అప్పులు చేసుకొని ఉచ్చులో చిక్కుకు టున్నారు. వడ్డీవ్యాపారం చేయాలంటే ప్రభుత్వం అనుమతి ఉండాలి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం వడ్డీ వసూలు చేయాలి అలాకాకుండా వి.కోటలో చట్టి విరుద్ధంగా వడ్డీలు వసూలు చేస్తున్నారని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. వి.కోటలో అధిక వడ్డీలకు అప్పులు తీసుకునే పరిస్థితి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పుకోవచ్చు బ్యాంకు నిబంధనలబీ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి కఠినమైన నిబంధనలు, హామీలు (కొలేటరల్) అడుగుతాయి. నిరక్షరాశులు, పత్రాలు లేని వారు, లేదా తక్కువ ఆదాయం ఉన్నవారు బ్యాంకులను ఆశ్రయించలేకపోతున్నారు. తక్షణ అవసరం, ఆరోగ్యం బాగాలేకపోవడం, పిల్లల చదువులు, వివాహాలు, లేదా పంట పెట్టె-బడి వంటి అత్యవసర ఖర్చులకు తక్షణమే డబ్బులు కావాలి. ఈ సమయంలో ప్రైవేటు - వడ్డీ వ్యాపారులు తక్షణమే డబ్బులు అందిస్తారు, చిన్న వ్యాపారస్తులు, రైతులు, చిన్న వ్యాపారాలు నడుపుతున్నవారు, లేదా వ్యవసాయం చేస్తున్నవారు తరచుగా పెట్టుబడులు కోసం డబ్బులు అవసరం అవుతుంది. పంటలు సరిగా పండక పోయినా, వ్యాపారంలో నష్టంవచ్చిన, వీళ్ళు అప్పులు ఊబిలో కూరుకుపోతారు. అవగాహన లేని, అధిక వడ్డీల వల్ల ఎదురయ్యే నష్టాలపై చాలామందికి సరైన అవగాహన ఉండదు. తేలికగా డబ్బులు దొరికిందన్న ఆనందంలో భవిష్యత్తులో వచ్చే సమస్యలను గ్రహించలేరు. ఎలాంటి వడ్డీలు అయినా తీసుకొని ఇబ్బందులు పడుతున్నారు. వి.కోట ప్రైవేటు -వడ్డీ వ్యాపారులు రోజువారి, వారానికి, నెలకు వడ్డీలను వసూలు చేస్తారు. ఈ వడ్డీరేట్లు-బ్యాంకులతో పోలిస్తే చాలా ఎక్కువ. ఉదాహరణకు, రోజుకు 5శాతం నుండి 10శాతం వడ్డీలు వసూలు చేసే వరకు కూడా ఉన్నారు.అంటే, నెలకు రూ150 నుండి రూ300 వడ్డీ అవుతుంది. చిన్న మొత్తాలకు కాకుండా అధిక వడ్డీలు వసూలు చేయబడతాయి. ఒక వ్యక్తి రూ5000 అప్పు తీసుకుంటే, నెలాఖరుకు రూ7500 లేదా అంతకంటే ఎక్కువ చెల్లించవలసివస్తుంది. బాధితుల కష్టాలు,అధిక వడ్డీలకు అప్పులు తీసుకున్న వారు అనేక కష్టాలను అనుభవిస్తారు. ఆర్థిక చిక్కులు వడ్డీలు కట్టడానికి సంపాదించిన డబ్బులు అంతా సరిపోతుంది. అసలు తీర్చడం ఎప్పటికీ సాధ్యం కాదు. ఒక అప్పు తీర్చడానికి ఇంకొక అప్పు తీసుకోవడం, ఆ అప్పు కూడా అధిక వడ్డీతో ఉండడం అనేది ఒక విష వలయంలో తయారవుతుంది. మానసిక ఒత్తిడి: అప్పులు తీర్చలేక చాలామంది మానసిక ఒత్తిడికిలోనవుతున్నారు. కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు.

**ఆదాయ పన్నుశాఖ ఏం చేస్తుంది..?** నిబంధనల ప్రకారం చేతి బదులుగా అప్పు ఇస్తే అనుమతి అవసరం లేదు, వ్యాపారంగాచేస్తే మాత్రం లైసెన్స్‌ఉండాలి, జిల్లా వ్యాప్తంగా అప్పు ఇస్తున్న ఫైనాన్స్ సంస్థలు ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి అనుమతి లేకున్నా... ఆదాయపన్ను శాఖ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తుంది. ఐటీ-శాఖ ఎందుకు పట్టించుకోకపోవడం లేదు అంతుచిక్కని ప్రశ్నగా మారింది. డైలీ, ఫైనాన్స్ నడిపిస్తున్న వారిలో 95 శాతం మంది కనీస రూ లక్ష కూడా ఆదాయ పన్ను చెల్లించడంలేదని సమాచారం తెలుస్తుంది.

**కుటుంబ సమస్యలు...** ఆర్థిక సమస్యలు కుటుంబాల్లో కలహాలకు, విచ్ఛిన్నాళ్ళకు దారితీస్తున్నాయి. వేధింపులు వడ్డీ వ్యాపారులకు పాల్పడుతున్నారు. ఇంట్లోని విలువైన వస్తువులను తీసుకోపోవడం, లేదా బజారులో పరువు తీయడం వంటివి జరుగుతున్నాయి. దీనివలన కొంత మంది అవమానం తట్టుకోలేక ఆత్మహత్యకి కూడా పాల్పడుతున్నారని తెలుస్తుంది.

**ప్రభుత్వం, ప్రజల బాధ్యత...** వి.కోటలో అధిక వడ్డీల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం. ప్రజలు ఇద్దరూ కృషి చేయాలి. అధికారులు నిఘా వర్గాలు ఇలాంటి వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా అవగాహన కార్యక్రమాలు అధిక వడ్డీలు వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

**సులభమైన ఋణసదుపాయాలు...** బ్యాంకులు, సహకార సంఘాలు నిరుపేదలకు, చిన్న వ్యాపారులకు, రైతులకు సులభంగా, తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చేలా చూడాలి.

**చట్టపరమైన చర్యలు...** అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, రుణసంఘాలు ఏర్పాటు - చిన్న మొత్తాలను పొదుపు చేసుకొని, సభ్యులకు తక్కువ వడ్డీకి ఇచ్చే స్వీయ - సహాయక బృందాలను ప్రోత్సహించాలి.

**ప్రత్యామాయాలను అన్వేషణ...** అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామాయాలను ఆర్థిక సహాయ మార్గాలను అన్వేషించడంలో ప్రజలకు సహాయం చేయాలి. అధిక వడ్డీల సమస్య కేవలం ఆర్థిక సమస్య కాదు. అది సామాజిక సమస్య. దీనిని పరిష్కరించడానికి సమిష్టి కృషి అవసరం. లేకపోతే, అనేక కుటుంబాలు ఈ అప్పుల ఊబిలో కూరుకుపోతాయి కన్నీట పర్యంతం కావడం కాయం. కావున దీనికి సంబంధించిన అధికారులు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

## కాణిపాకం గణనాథుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి



**ఐరాల (మేజర్‌న్యూస్):** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీరామచంద్రడి హుచార కుటుంబ సమేతంగా ఆదివారం ఉదయం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్ధం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ, ఎఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఎఈఓ రవీంద్రబాబు చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఎస్ఐ నరసింహులు, టెంపుల్ ఇన్ స్పెక్టర్, చిట్టిబాబు చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రికి బీజేపీ నేత కోలా ఆనంద్ స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తిరుపతి పర్యటన సందర్భంగా రేణిగుంట విమానాశ్రయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డితో కలిసి భారతీయ జనతా పార్టీ రాష్ట్రకార్యదర్శి కోలా ఆనంద్ స్వాగతం పలికారు. బిజెపి తిరుపతి జిల్లా కార్యాలయంలో జిల్లా పదాధికారులు, సీనియర్ నాయకులతో సమావేశంలో పాల్గొన్నారు. సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నారని, అదేవిధంగా కూటమి నాయకత్వంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతూ ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమ, జిల్లా ప్రధాన కార్యదర్శి బిడి బాలాజీ, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి జిల్లా కార్యదర్శి మునీశ్వరి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞ శ్రీ, మండల అధ్యక్షులు హరీష్ రెడ్డి, ఏడం కృష్ణయ్య, తిరుమల శెట్టి నరేష్, భగీర్థి వెంకటేష్, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, యతేందర్ రెడ్డి, సీనియర్ సభ్యులు కూనాటి నాగరాజు, మోదుగుల నాగరాజు, యువమోర్చా అధ్యక్షులు భరత్ నాయుడు, వెంకటేశ్వర్లు, హరి, రాజా రాయల్, పాల్గొన్నారు.

### ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థుల

## పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమం

**వాకాడు, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ ఆర్మీ విభాగం ఎన్సిసి క్యాడెట్లు పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రముఖ సందర్శన స్థలమైన వాకాడు మండలం తూపిలిపాలెం గ్రామం వద్ద బీచ్‌లో నిర్వహించారు. తూపిలిపాలెంలోని బీచ్‌ని శుభ్రపరిచి అక్కడ ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర చెత్తను తొలగించి ఈ ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచారు. ఎన్సిసి అధికారి గోవిందు మాధవయ్య మాట్లాడుతూ ఎన్.బి.కేఆర్ కళాశాల ఆర్మీ ఎన్సిసి క్యాడెట్లు సంవత్సరానికి రెండుసార్లు బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నారని, ఇక్కడికి వచ్చే సందర్శకులకు ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరించి సముద్ర పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గమనించిన దుగ్గరాజపట్నం మెరైన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సౌమ్య క్యాడేట్లను అభినందించి వారి వివరాలు తెలుసుకొని ఇలాంటి కార్యక్రమాలు



విద్యార్థులు చేయడం చాలా గొప్ప విషయమని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ మరియుసహాయ సహకారాలు అందిస్తున్న కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి విజయ్ కుమార్ రెడ్డికి సందర్శకులు, దుగరాజపట్నం మెరైన్ ఎస్ఐ తమ కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ గోవిందు మాధవయ్య, 65 మంది ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.



## 6 నుండి వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తొండమాన్‌పురం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆగస్టు 6 నుండి 9వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఆగస్టు 6న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణంతో పవిత్రోత్సవాలు ప్రారంభమవుతాయి ఇందులో భాగంగా ఆగస్టు 7న ఉదయం పవిత్ర ప్రతిష్ఠ, సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, ఆగస్టు 8న ఉదయం పవిత్ర సమర్పణ, సాయంత్రం చతుష్టానార్చన నిర్వహిస్తారు. ఆగస్టు 9న ఉదయం మహా పూర్ణాహుతి, పవిత్ర వితరణ, స్నపనతిరుమంజనం, చక్రస్నానంతో పవిత్రోత్సవాలు ముగుస్తాయి. అనంతరం సాయంత్రం ప్రాకార ఉత్సవం, ఆస్థానం చేపడతారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# అతీ గతిలేని.. కార్పొరేషన్ రుణాలు..?

మొదటిపేజీ తరువాయి

చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ రుణాలు రాకపోవడంతో.. స్వయం ఉపాధి పొందవచ్చని ఆశపడిన వారు అబాసూపాలయ్యారు.దరఖాస్తు దారులందరూ మండిపడుతున్నారు.లక్ష్యం మూరెడు.. దరఖాస్తులు బారెడు బీసీ, ఎస్సీ, ఈబీసీ, కాపు సామాజికవర్గాల్లో అర్హులైన వారికి రాయితీ రుణాలిస్తామని సర్కారు వారు ఓహో అనిపించారు. తీరా ఆచరణలోకి వచ్చేసరికి రుణ లక్ష్యాలు వందల్లోనే ఇచ్చారు. ఒక నియోజకవర్గంలో అన్ని కార్పొరేషన్లు కలిపి సుమారు 100 యూనిట్లు కేటాయిస్తే అంతకు పది రెట్లు దరఖాస్తులు కూడా వచ్చాయి. ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసు కోవాలని ప్రభుత్వం 31 మార్చి 2025 కు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల అవకాశం కల్పించింది. ఆ నెలంతా స్వీకరించడంతో వేలాదిగా దరఖాస్తులు వచ్చిపడ్డాయి. వాటిని ఏప్రిల్ నెలలో మండల స్థాయిలో వడబోసిన ఎంపీడీఓలు. ఆయా బ్యాంకులకు పంపించారు. బ్యాంకులు కూడా రుణం ఇచ్చేందుకు ఆసక్తి చూపాయి. బ్యాంకుల నుంచి ఆమోదం లభించిన వారంతా శ్రావణ మాసం లో మంచి రోజులలో తమ యూనిట్లను ప్రారంభిద్దామని గంపెడాశతో ఎదురుచూస్తున్నారు. కానీ, వారి ఆశలపై ప్రభుత్వం నీళ్లు జల్లింది. మంజూరు చేసిన యూనిట్లకు, వచ్చిన దరఖాస్తులకు ఎక్కడా లంగరు అందకపోవడంతో ప్రభుత్వం మార్జిన్ డబ్బులు విడుదల చేయకుండానే కార్పొరేషన్ రుణ ప్రక్రియను అప్పటికప్పుడు నిలిపి వేసింది. ఈ రుణాలపై ముందుకు వెళ్లవద్దని మే 8న ఆదేశాలిచ్చింది. ఫలితంగా కార్పొరేషన్ రుణాల ప్రక్రియ ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా ఉమ్మడి తిరుపతి జిల్లాలో ఒక్క యూనిట్ కూడా ఇప్పటి వరకూ మంజూరు కాలేదు. ఒక యూనిట్ విలువ రూ.2 లక్షలనుకుంటే అందులో50 శాతం అంటే రూ.లక్ష ప్రభుత్వ సబ్సిడీ. మిగిలిన రూ. లక్ష బ్యాంకు రుణం. ఇస్తానన్న 50 శాతం సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేయకుండా మూడు నెలలుగా ముప్పుతిప్పలు పెడుతోంది. రుణాల పేరిట దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం ఎందుకు.. ఇప్పుడు తమ ఆశలను ఆడియాసలు చేయడం ఎందుకని దరఖాస్తుదారులు ప్రశ్నిస్తున్నారు. రుణం ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకొచ్చినా ప్రభుత్వం కావాలనే సబ్సిడీ విడుదల చేయకుండా చివరి నిమిషంలో అర్ధాంతరంగా ఈ ప్రక్రియను నిలిపివేసిందని మండిపడుతున్నారు.

## వెంటనే మంజూరు చేయాలి..

కుటుంబ పోషణ కోసం వస్త్ర, కిరాణా దుకాణాలు పెట్టుకుందామని బీసీ కార్పొరే షన్ రుణానికి దరఖాస్తు చేసుకున్న వారు ఆఋణం వస్తుందా అని కళ్లల్లో ఒత్తులు వేసుకుని మరీ ఎదురు చూస్తున్నారు. ఐదు నెలలు గడచినా ఇప్పటి వరకూ రుణం మంజూరు కాలేదు. అధికారులను అడిగితే లబ్ధిదారుల లిస్టు పంపామంటున్నారు. రుణాలు మంజూరైన జాబితాయే రాలేదని చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి త్వరితగతిన బీసీ రుణాలు మంజూరు చేయాలి.

**– దేరంగుల సత్యనారాయణ, ఎర్రమిట్ట, తిరుపతి**

## రుణాలివ్వకపోవడం అన్యాయం

కార్పొరేషన్ రుణాల పేరు చెప్పి, కాపులను ప్రభుత్వం దగా చేసింది. అందరికీ రుణాలని ఆశలు కల్పించి, తీరా యూనిట్ల మంజూరు సమయం వచ్చేసరికి చేతులెత్తేయడం చంద్రబాబు సర్కార్కు కొత్తేమీ కాదు. ప్రతి ఎన్నిక ల్లోనూ జనాన్ని ఇలానే నమ్మించి మోసం చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. సబ్సిడీ సొమ్ము విడుదల చేయలేనప్పుడు అంత హడావుడిగా రుణ ప్రణాళిక ప్రకటించడమెందుకు? రుణాల మంజూరు ప్రక్రియ మొదలై ఐదు నెలలైనా ఇంతవరకూ ఒక్కరంటే ఒక్కరికైనా రుణం మంజూరు చేసి ఉంటే చెప్పాలి.

**– ఎర్రం శెట్టి గుర్రప్ప, విద్యానగర్ కాలనీ, తిరుపతి**

## ఆశలు ఆవిరిగా మిగిలాయి

ప్రభుత్వం రాయితీ రుణాలిస్తుందని ఆశపడి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. మండల స్థాయిలో జాబితాలపై పరిశీలన జరిపి, బ్యాంకుకు వెళ్లేసరికి ప్రభుత్వం రాయితీ సొమ్ము విడుదల చేయలేదని సమా ధానం చెబుతున్నారు. సర్కారు ఉదాసీనత కారణంగా ఐదు నెలలుగా ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం ఉండటం లేదు. అసలు రుణాలిస్తారో ఇవ్వరో అర్థం కావడం లేదు.

**– కోడూరు తేజ, కేసీ, పేట, తిరుపతి రూరల్ మండలం**

## అసలు రుణాలు ఇస్తారా - ఇవ్వరా?

ఎకనామికల్లీ వీకర్ సెక్షన్ (ఈడబ్ల్యూఎస్) కార్పొరేషన్ రుణాలు వస్తాయని దరఖా స్తుదారులు మూడు నెలలుగా ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఇస్తామన్న రుణాలు రాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న వారే ఎక్కువగా కనిపిస్తున్నారు. రుణాలు వెంటనే మంజూరు చేయాలి. స్వయం ఉపాధికి అవకాశాలు మరింత పెంచాలి. రుణాలకు సంబంధించి సబ్సిడీ ప్రభుత్వం విడుదల చేయకుంటే బ్యాంకులు మాత్రం ఎలా రుణాలు ఇస్తాయి.

**– శంకరయ్య, బైరాగి పట్టెడ, తిరుపతి**

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు డబల్ వన్ డబల్ జీరో కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# బాలసాహిత్యం నేటి సమాజానికి అత్యవసరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక సమాజంలో బాలసాహిత్యం సమాజానికి ఎంతో అవసరమని వైస్ ఛాన్సలర్ ఆచార్య అప్పారావు తెలిపారు. ఎస్వియు సెనెట్ హాల్లో ప్రముఖ బాలసాహిత్య వేత్త డా.గంగిశెట్టి శివకుమార్ కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న సందర్భంగా ఆదివారం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, పంచసహస్రావధాని డా.మేడసాని మోహన్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. 40 ఏళ్ల క్రిందట ఎం.ఏ, తెలుగు, పిహెచ్.డి, చేసిన ఓ అధ్యాపకునికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును బాల సాహిత్య సృజనకు గాను ఇవ్వడం ఆనందం కలిగించిందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ వారు రాసిన 'కబుర్ల దేవత' పుస్తకాన్ని చూశాక ఎంతో గొప్ప అనుభూతి కలుగుతుందని, నైతికత, కుటుంబ వ్యవస్థ వంటి వాటి విశిష్టతను కథలు వివరిస్తాయని, కొన్ని కథలను వివరించారు. ప్రముఖ అవధాని డా.మేడసాని మోహన్ మాట్లాడుతూ శివకుమార్ తామంతా కలసి యస్వీయూ తెలుగు విభాగంలో చదువుకున్నామన్నారు. శివకుమార్ కథలు చందమామ పత్రికలో అచ్చు వేశారని చెప్పారు. ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గంగిశెట్టి బాల కథలే కాకుండా దేవాలయాలు, ప్రముఖ క్షేత్రాల చరిత్ర వెలికి తీశారని, కల్పనా సాహిత్యంలో బాలకథ రాయడం చాలా కష్టమని ఆపని శివకుమార్ చాలా చాకచక్యంగా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సి.గోవిందరాజు, ఆచార్య జక్కంపూడి మునిరత్నం, డా.నాగసూరి వేణుగోపాల్, డా.ఎం. రామలింగయ్య, డా.వి. ఆర్. రాసాని, అంకమ నాయుడు, డా.రాజశేఖర్ ప్రాచ్య పరిశోధన సంస్థ, శ్రీకృష్ణదేవరాయ సత్సంగ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సభలో ప్రముఖ రచయితలు జిల్లెళ్ల బాలాజీ, కృష్ణస్వామి రాజు, మల్లీశ్వరరావు, మూరిశెట్టి గోవిందు, తోట వెంకటేశ్వర్లు, పేరూరు బాలసుబ్రహ్మణ్యం, షణ్ముగం ఆచార్యులు దామోదర నాయుడు, ఆనంద నాయుడు, వెంకట్రావు, బాలాజీ, నరసింహ, డా.నారాయణ, డా.వీరభద్ర, డా.ఆదిశేషయ్య , డా.సునీల్, డా.అశోక్, డా.వెంకటేశ్ నాయక్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిరుపేదలను అభివృద్ధి చేయడమే నా ప్రథమ కర్తవ్యం

## - శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నదని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బంగారు కుటుంబం, పి4 పథకంపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి నియోజక వర్గం పరిధిలో 32 కంపెనీలు పారిశ్రామికవేత్తలతో సమీక్ష సమావే శం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేదరికం నిర్మూలించే దుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బంగారు కుటుంబం పథకాన్ని శ్రీకాళహస్తి పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేయాలని కోరారు. శ్రీకాళహస్తిలో 11866 మంది పేదలను గుర్తించామని, వారిని శ్రీకాళహస్తి పరిధిలో పారిశ్రామికవేత్తలు దత్తత తీసుకొని వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఇప్పటికే శ్రీకాళహస్తిలో 2367 కుటుంబాలను 796 మంది దాతలు దత్తత తీసుకొని బంగారు కుటుంబం పథకానికి మార్గదర్శకులు అయ్యారని సంతోషం వ్యక్తం చేశారు. మిగిలి ఉన్న వారిని కూడా శ్రీకాళహస్తి పారిశ్రామిక వేత్తలు దత్తత తీసుకొని వారి జీవితాలను మార్పు చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు. రాబోయే రోజులలో శ్రీకాళహస్తి పట్టణం సుందరీకరణ, స్వర్ణముఖి నది ఆధునీకరణ, ట్రాఫిక్ నియంత్రణకు ఎంజీఎం లాడ్జి స్వర్ణముఖి నది కట్టమీద నుండి శుక్ర బ్రహ్మ ఆశ్రమం రోడ్డు వరకు అప్రోచ్ రోడ్లు, శివమ్ టు శివం రోడ్డు నిర్మాణం, గిరి ప్రదక్షణ సిమెంట్ రోడ్డు నిర్మాణం, దేవస్థానం మాస్టర్ ప్లాన్ ప్రణాళిక బద్ధంగా అమలు చేసి శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు.

# రెండు లక్షల పుస్తకాల పంపిణీ పూర్తి

## ఉపాధ్యాయ దంపతులు తులసినాథం నాయుడు, పుష్ప ఘనత



**పలమనేరు మేజర్ న్యూస్** గంగవరం మండల పరిధిలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఉపాధ్యాయ దంపతులు పైనేని తులసినాథం నాయుడు, పుష్ప రెండు లక్షల పుస్తకాలను రెండు రాష్ట్రాల పరిధిలో విద్యార్థులకు ఉచితంగా పంచిపెట్టారు. 2017వ సంవత్సరం నుండి వివిధ తల వారీగా తాను స్వయంగా కూర్చిన నీతి పద్యాలు పుస్తకాలు ఒక లక్షా 50 వేలు ముద్రించి పంచిపెట్టారు. ఇవి కాకుండా పెద్ద బాలశిక్ష పుస్తకాలు 5000, పాఠశాల ప్రార్థన కొరకు తాను కూర్చి ముద్రించిన జ్ఞాన దీపాలు పుస్తకాలు 3000 పంచిపెట్టా రు. బొమ్మల భారతం,బొమ్మల రామాయ ణం,బొమ్మల భాగవతం,బొమ్మల పంచతంత్ర కథలు,హరికిషన్ కథలు, సినబ్బ కథలు, తెనాలి రామకృష్ణ కథలు, అక్బర్ బీర్బల్ కథలు, చందమామ కథలు, నసీరుద్దీన్ కథలు, తెలుగు వ్యాకరణము, వ్యాసాలు, దేశ నాయకుల జీవిత చరిత్రలు,వివిధ శతకాలు, తాను రచించిన తులసాకులు,తులసి రసాలు తులసి పుష్పాలు,రచయితలు– శాస్త్రవేత్తలు, మొదలైన పుస్తకాలు 40 వేలకు పైగా సొంత నిధులతో కొని పంచిపెట్టారు. జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ తో కలిసి 200 పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలను అందించారు. ఇవన్నీ కలిసి రెండు లక్షల పంపిణీ మైలురాయిని దాటడం పట్ల పలువురు హర్షం ప్రకటించి తులసినాథం నాయుడు దంపతులను అభినందించారు.

## వైయస్సార్సీపి నేతల ఇంట విషాదం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని నడవలూరు గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నేత, జిల్లా ప్రచార విభాగం ఉపాధ్యక్షుడు యోగానందరెడ్డి మాతృమూర్తి ధనమ్మ (78) అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మృత దేహానికి,జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పుష్పాంజలులు సమర్పించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే తిమ్మరాజుపల్లి అరుంధతివాడకు చెందిన మాజీ సచివాలయ కన్వీనర్ చంద్రబాబు సోదరుడు శివరామయ్య(43)మృతికి, నియోజక వర్గ ఇన్చార్జ్ మోహిత్ రెడ్డి, ప్రగాఢసానుభూతి తెలిపారు. వీరితోపాటు రామచంద్రపురం, తిరుపతి రూరల్ మండలాలకు చెందిన మండల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించి మృతుల కుటుంబాలను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రన్న సుపరిపాలనలో ఇంటింటా సంతోషం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం బిఎన్ కండ్రిగ మండలం పుత్తేరి, పివి కండ్రిగ, అలతూర్, విఎస్ పురం గ్రామపంచాయతీల పరిధి లో సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ శంకర్ రెడ్డి ఇంటింటికి వెళ్లారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామస్తులు వృద్ధులు మహిళలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తక్కువ సమయంలోనే సుపరిపాలన ద్వారా సత్యవేడు నియోజకవర్గ ప్రజలతోమమేకమై, ముందుకు సాగుతూ కూరపాటి శంకర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలను ముఖ్యంగా టిడిపి మహిళా నాయకురాలను సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో అందరిని కలుపుకొని పోతూ ప్రచారాన్ని మండలాలలో జోరుగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు కార్యకర్తలు, మండల నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో నాదముని మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలం గొడుగుచింత గ్రామానికి చెందిన దుబాయ్ నాదముని ఆదివారం ఉద యం గుండెపోటుతో మృతి చెందాడు. నాదముని పెనుమూరులో చికెన్ సెంటర్ పెట్టుకుని కుటుంబాన్ని పోషిం చేవాడు. ఆదివారం ఉదయం చికెన్ సెంటర్ వద్ద గుండెపోటు రావడంతో పెనుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ స్వగ్రామం గొడుగుచింతకు వెళ్లి నాదమునికి నివాళులర్పించి నాదముని భార్య కల్పనను పిల్లలను ఓదార్చి ధైర్యం చెప్పాడు.

## మార్కెటింగ్ డైరెక్టర్ గురుస్వామికి ఘన సన్మానం



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాల కూరుకు చెందిన గురుస్వామి బంగారుపాల్యం మార్కెటింగ్ డైరెక్టర్గా నియమించినందుకు ఆదివారం స్వగ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు చూడ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ షణ్ముఖం. లెక్చరర్ పెద్ద పాల్యం నాగరాజులు పాల్గొన్నారు.

## 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం వెంటనే 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని, 30% మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవి డిమాండ్ చేశారు. నగరంలోని ఓ ప్రైవేటు కోచింగ్ సెంటర్లో ఆదివారం జిల్లా ఏపీటీఎఫ్ విస్తృత కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన హాజరై మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలపరిమితి గడిచిపోయిన 12వ పీఆర్సీ అమలు కావాల్సి ఉండగా కనీసం 12వ వేతన సవరణ సంఘాన్ని కూడా ఏర్పాటు చేయలేదని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణమే 12వ కమీషన్ ను ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని, పెండింగ్ ఉన్న డీఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అఖిలభారత విద్యాసంఘాల చీఫ్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులు చదువు చెప్పే అవకాశం కల్పించమని ఫ్యాప్టో డిమాండ్ చేసే స్థితికి ప్రభుత్వం వచ్చిందంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం అవుతోందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి జి.చంగల్రాయలు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కల్తీ నూనె విక్రయాలపై చర్యలకు బీజేపీ నేత మంత్రికి విజ్ఞప్తి

### ఆహార భద్రతా తనిఖీ వాహనం ప్రజల కోసం అందుబాటులో వచ్చేలా చర్యలు తీసుకోవాలి



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో కల్తీ వంట నూనె విక్రయాలు ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, ఈ విషయంలో జిల్లా ఆహార భద్రతా అధికారుల నిర్లక్ష్యం బాధాకరమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేస్తూ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లారు. వివిధ మార్కెట్లలో నకిలీ బ్రాండ్ల నూనెను లేబులింగ్ లేకుండా విక్రయిస్తున్న వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు ఫిర్యాదు చేసి, వినతిపత్రం సమర్పించారు. కల్తీ నూనె వాడకంతో గ్యాస్ అజీర్ణం, గుండె, లివర్ సంబంధిత వ్యాధులతో పాటు క్యాన్సర్ వంటి జబ్బులు కూడా అధికంగా వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్, రేణిగుంట బస్టాండ్, రైల్వేస్టేషన్ బైరాగిపట్టెడ ప్రాంతాల్లో అనధికారికంగా నూనెను విక్రయిస్తున్న వ్యాపారులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే ప్రజల ఆరోగ్యాన్ని ముప్పు పెట్టుతున్నారన్నారు రోడ్డు పక్కన భోజన కేంద్రాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఈ నకిలీ నూనెను వినియోగిస్తున్నాయని ఆరోపించారు. 2023 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం తిరుపతికి కేటాయించిన వాహనం ఇప్పటివరకు ప్రజలకు ఉపయోగపడకపోవడం విచారకరమని, దీనిని తిరుపతిలో తనిఖీలకు వినియోగించాలని కోరారు. బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆర్ఎస్ ఫుడ్‌కోర్ట్‌లో పరీక్షించిన నూనె విలువ 53గా ఉన్నా కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర అనర్థాలకు దారితీయవచ్చని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**బీజేపీ తరపున సమర్పించిన ప్రధాన డిమాండ్లు**

తిరుపతిలోని అన్ని ఆయిల్ డీలర్లపై తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి. నూనె నమూనాలు సేకరించి ల్యాబ్ ద్వారా పరీక్షలు జరిపించాలి నిర్లక్ష్యం చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలిని కోరారు. ప్రజల అవగాహన కోసం ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ఆహార భద్రత పరీక్షల వాహనాన్ని మార్కెట్లలో వినియోగంలోకి తేవాలి. ఈ విషయంలో వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులతో పాటు కోలా ఆనంద్ భాను ప్రకాష్ రెడ్డి బిజెపి ప్రధాన కార్యదర్శు డాక్టర్ నరేష్, బీడీ బాలాజీ నరేష్ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారూ కరుణించండి... చలాన కట్టారు.. సర్వే మరిచారు

### చలాన చెల్లించి నాలుగు నెలలు గడిచినా సర్వే కోసం నిరీక్షణ బాధితుడు రాఘవ రెడ్డి విజ్ఞప్తి

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూర్వకాలం నుంచి తమ అనుభవంలో ఉన్న వ్యవసాయ భూమిని రిసర్వేలో అవకతవకలు చేసారని రీసర్వే చేసి తమ భూములు హద్దులు చూపి పట్టాదారు పాసుపుస్తకంలో నమోదు చేసి ఇవ్వాలని చిత్తూరు జిల్లా సర్వేయర్‌కు చలాన కట్టి నాల్గునెలలు పూర్తి కావస్తున్నా నేటికి సర్వే చేయడం మరిచిపోయారని చిత్తూరు జిల్లా కలెక్టర్ గారూ నాసమస్యపై కరుణించాలని ఐరాల మండలం దిగువ కామినాయణపల్లికి చెందిన కె.మునస్వామి రెడ్డి కుమారుడు కె.రాఘవరెడ్డి విజ్ఞప్తి చేశారు. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలాఉన్నాయి. చిత్తూరు జిల్లా, ఐరాల మండలం కమినాయనపల్లి రెవెన్యూ గ్రామ లెక్కల ధాఖలలో సర్వే నెంబరు:331/ఏ నందు 03, ఎకరాల 61 సెంట్లు, సర్వే నెంబరు: 336 నందు 0.23 సెంట్లు, సర్వేనెంబరు:324 నందు 33 సెంట్లు వంటి విస్తీర్ణం గల భూములు మాఅనుభవంలో రికార్డులో ఉన్నాయి. అయితే 2023 సంవత్సరంలో మాభూములు రీసర్వే చేసినప్పుడు భూములు మార్చి తారు మారు చేసి రికార్డులలో నమోదు చేసిన నాభూములు చిత్తూరు జిల్లా సర్వేయరు సర్వే చేసి హద్దులు చూపి పట్టదారుని పాసుపుస్తకాలు లో నమోదు చేసి ఇవ్వని 2025 మార్చి 12 వతేది బ్యాంకులో చలనా కట్టి నాల్గు నెలలు గడుస్తున్న నేటికి సర్వే చేయక పోవడం గమనార్హం. ఐరాల మండలం పరిధిలోని కామినాయన పల్లి రెవెన్యూ గ్రామ లెక్కల ధాఖలలో సర్వే నెంబరు 331/ఏ నందు03 ఏకరాల, 61 సెంట్లు, సర్వేనెం:336 నందు 0:23 సెంట్లు, సర్వేనెం: 324 నందు 0:33 సెంట్లు వంటి విస్తీర్ణం గల భూములు ను 2023 సంవత్సరంలో రెవెన్యూశాఖ అధికార్లు రీసర్వే చేసి నాఅనుభవంలో, రికార్డులలో ఉన్న భూములు తారు మారు చేసి నందున మాపక్క దార్లతో తగాదాలు ఏర్పడినాయి. అందుకోసం మాఅనుభవంలో రికాడ్లులో ఉన్న భూములను సర్వేచేసి హద్దులు చూపి పట్టదారుని పాసుపుస్తకాలలో భూములు నమోదు చేయాలని 2025 మార్చి 12 వతేది చిత్తూరు నందు ఉన్న భారతీయ స్టేట్ బ్యాంక్‌లో 1750 చలాన కట్టి డీడీఓ కోడ్ నెంబరు:11012305001 నెంబరు గల రశీదు పొంది నాను. 2025 మార్చి 20 వతేది లోగా సర్వే చేసి సమస్య పరిష్కారం చేస్తామని రసీదులో ఉంది. అదేరోజున చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినాను. అయిన ఫలితం లేదు. నేను నా అనుభవంలో ఉన్న భూములను సర్వే చేయాలని చలనా కట్టి 4నెలలు పూర్తి కావస్తున్నా నేటికి జిల్లా సర్వే అధికార్లు సర్వే చేయడం మరిచిపోయినారు. కావున ఇప్పటికైనా మీరు నసమీద దయఉంచి పూర్వకాలం నుంచి నాఅనుభవంలో రికార్డులలో ఉండి రెవెన్యూ శాఖ అధికార్లు తారు మారు చేసినభూమిని కలెక్టర్ వారు మాసమస్య పై కరుణించి జిల్లా సర్వేయర్ చేత సర్వే చేసి నాపేరుతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకంలో భూములు నమోదు చేసి నాకు న్యాయం చేయగలరని బాధితుడు కె.రాఘవ రెడ్డి కోరుతున్నారు.

## రికార్డుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టడం విడ్డూరం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యాప్‌లతో పిల్లలకు అక్షరాలు రావని, గిన్నిస్ బుక్ రికార్డుల కోసం పాఠశాల తెలిసిన తర్వాత యోగా, పిటిఎం పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తులు తెచ్చి ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గమైన చర్యని, ప్రభుత్వం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రకరకాల యాప్ల వల్ల పిల్లలకు అక్షరాలు, గణితం వస్తుందా అని సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బోధనకి ఆటంకంగా ఉన్న అన్ని రకాల యాప్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లీఫ్ యాప్ ద్వారా పిల్లల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజనం వివరాలు మాకు మాత్రమే ఉంటుందని, మంత్రి చెప్పినా ఆచరణలో రకరకాల యాప్‌లు పిల్లల భోదనకు ఆటంకంగా ఉన్నాయని తెలిపారు. పాఠశాల సమయంలో కర్మయోగి, పి4 ద్వారా దత్తత తీసుకోవాలని వత్తిడి వల్ల బోధనకు ఆటంకం కలుగుతుందని ఆలోచన విద్యాశాఖ అధికారులకు లేదా అని ప్రశ్నించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి మాట్లాడుతూ 24 నెలలు గడిచినప్పటికీ 12వ పిఆర్‌సి కమిషన్ చైర్మన్‌ను నియమించకపోవడం దారుణమని, తక్షణం 12 పిఆర్సి కమిషన్ చైర్మన్ నియమించాలని, నాలుగు డీఎలను చెల్లించాలని, ఇతర బకాయిలన్నీ చెల్లించాలని కోరారు. ప్రభుత్వం తక్షణం ఉపాధ్యాయుల సమస్యల మీద స్పందించకుంటే ఆగస్టు 12న చలో డైరెక్టర్ కార్యాలయం కి పిలుపు నిస్తామని తెలిపారు. మరొక బిఆర్‌టిఎస్ రోడ్డు ఉద్యమానికి ఉద్యోగ ఉపాధ్యాయులు సిద్ధమవుతారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు దండు రామచంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా కార్యదర్శులు సురేష్, పద్మజ, రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు పాల్గొన్నారు.

## ఆదివారం అయితే అగ్రహారం వాహనదారులకు పలు ఇబ్బందులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం అగ్రహారం పోయే రోడ్డులో ఆదివారం అయితే వాహనాదారులకు ఆ ప్రాంత ప్రజలకు, స్థానికంగా నివాసం ఉండే నివాసిస్తులు చాలా ఇబ్బందులు పడవలసి వస్తున్నది. అగ్రహారం టర్నింగ్ నుండి వాహనదారులు పోవా లంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం చికెన్, మటన్, చేపలు విక్రయదారులు మరి రోడ్డులో విక్రయాలు జరుపుతున్నారు. వెంటనే శ్రీకాళహస్తి మున్సిపాలిటీ అధికారులు. శ్రీకాళహస్తి పట్టణ పోలీసులు స్పందించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని, ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



## మంత్రి కందుల దుర్గేష్‌తో జనసేన పార్టీ నేతలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ పెద్దలు, మంత్రి కందుల దుర్గేష్ పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖలు మంత్రి నాగ పంచమి సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థానంనకు దర్శనంనకు విచ్చేశారు. మంత్రిని మర్యాద పూర్వకంగా శ్రీకాళహస్తి జనజన పార్టీ నేతలు మైనంపాటి చలపతి, కొత్వాల మల్లికార్జున్ తదితరులు మర్యాదపూర్వ కంగా కలిశారు. జనసేన పార్టీ స్థితిగతులు. అభివృద్ధి గురించి చర్చించారు.

## రేపు ఐసర్‌లో స్నాతకోత్సవం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్)లో మంగళవారం 6వ స్నాతకోత్సవం నిర్వహిం చనున్నట్లు డైరెక్టర్ శాంతను భట్టాచార్య ఆదివారం తెలిపారు. ఐసర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ స్నాతకోత్సవానికి గోదావరి బయోఫైనరీస్ లిమిటెడ్ చైర్మన్, డైరెక్టర్, విద్యా విహార్ విశ్వవిద్యాలయం చాన్సలర్ సమీర్ సోమయ్య, ఇంద్రసేన విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ జిల్లు సింగ్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు వివిధ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు స్నాతకోత్సవంలో సర్టిఫికెట్లు అందజేయడానికి తెలిపారు.





## నిత్యాన్నదాన పథకానికి విరాళం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అమలు జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు రూ.51వేలు విరాళం అందజేశారు. కాకినాడ జిల్లా చేబ్రోలుకు చెందిన వంశీ రామకృష్ణ నిత్యాన్న పథకానికి రూ.51,116లు ఆలయ అధికారులకు అందజేశారు.

## వైకాపాలో చేరిన తెలుగుదేశం పార్టీ నాయకులు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు వైకాపాలో చేరారు. మండలంలో జరుగు తున్న వైసిపి సంస్థాగత ఎన్నికలు గ్రామ కమిటీల ఏకగ్రీవ ఎన్నికల్లో భాగంగా వైకాపా మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. శెట్టిపేట పంచాయతీ తోటకురపల్లికిచెందిన కుమార్ రాజు, సింగిరిగుంటకు చెందిన రమేష్ నాయుడు, హరిలు వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. మండల అధ్యక్షులు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మీద్దింటి శంకరనారాయణ, మాజీ ఎంపీపీలు వెంకటరెడ్డి, రుక్మిణమ్మ, జంగాలపల్లి రమణ, సుధాకర్ రెడ్డి, షంషీర్, సాదిక్, కృష్ణారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా కృత్తిక మహోత్సవం

**రామకుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బల్ల పంచాయితీ పాలరేవు గడ్డ గ్రామంలో నెలకొనియుండు వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆడి (18) కృత్తిక మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ప్రత్యేక అభిషేకం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి మొక్కలు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అదేవిధంగా ఆగస్టు 16 శనివారం నాడు ఉదయం అంగరంగ వైభవంగా అభిషేకం మధ్యాహ్నం అన్నదానంను నిర్వహించనున్నట్లు పాలరేవు గడ్డ శ్రీ బాలమురుగన్ సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు. కావున రామకుప్పం మండలంలోని బల్ల, కెంచన బల్ల, సింగసముద్రం, 89 పెద్దూరు, వీర్నమల, విజులాపురం, వంశి గాని పల్లి వీర్నమల తాండ, గుట్టురు తండా, చిక్కపల్లితండా, కంగుంది, శివరామపురం, కొలమడుగు, దండి కుప్పం పంచాయతీల గ్రామస్తులు భక్తులు అందరూ పాల్గొనాలని వారు కోరారు. రామకుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జడ్పిసిటీ మునుస్వామి, మాజీ సర్పంచ్ జయశంకర్, మాజీ ఎంపిటిసి నాగభూషణం, మహేంద్ర నాయుడు, పాలరేవుగడ్డ శ్రీ బాలమురుగన్ సేవా సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## 50 సంలు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి ప్రభుత్వ పాఠశాలలో 1974-75వ సంవత్సరం పదవతరగతి చదివిన విద్యార్థులు 50 సంవత్సరాలు పూర్తి కావడంతో ఆదివారం తమ తోటి విద్యార్థి, అసోసియేషన్ అధ్యక్షులు నాగయ్యగారిపల్లికి చెంది న సంద్ర సిద్ధయ్య గార్డెన్‌లో స్వర్ణోత్సవ వేడుకలును శ్రీవారి పాదాల చెంత వనభోజనం ఏర్పాటు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ పదవతరగతి చదివిన తమకందరికీ 65 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో తోటి సహచరులందరూ ఆరోగ్య సూత్రాలను పాటించి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. తమతో పాటు విద్యనభ్యసించి మరణించిన సహచరులకు ముందుగా కొద్దిసేపు మౌనంపాటించి నివాళులర్పించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈ స్వర్ణోత్సవ కార్యక్రమం జరిగింది. అధ్యక్షులు సంద్ర సిద్ధయ్యానాయుడు, ఉపాధ్యక్షులు చంద్రబాబు నాయుడు, అప్పయ్య శాస్త్రి, కార్యదర్శి పార్లపల్లి పరందామరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వర్ణోత్సవ కార్యక్రమంలో సహచర పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ తమతో పాటు విద్యనభ్యసించిన పేద సహచరులకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని అలాగే సమాజానికి తమ వంతు సేవా కార్యక్రమాలను నిర్వహించాలని తీర్మానించారు. ఆదివారం ఫ్రెండ్షిప్ డే కావడంతో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అప్పుడప్పుడు పూర్వ విద్యార్థులైన తామందరం కలిసి మాట్లాడుకుంటే డాక్టరే అవసరం లేదని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొంది వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారు కూడా ఈ స్వర్ణోత్సవ కార్యక్రమాలకు హాజరై పాలుపంచుకోవటం చాలా సంతోషదాయకమని సహచర మిత్రులు అభినందనలు తెలిపారు. సహచరులందరూ ఆనందోత్స వాల మధ్య కేకు కట్ చేసి తోటి మిత్రులకు పంచిపెట్టారు. 2016వ సంవత్సరం ప్రారంభించిన ఈ అసోసియేషన్‌లోని సభ్యుల స్థానంలో నూతన సభ్యులను కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆతిథ్య మిచ్చిన సంద్ర సిద్ధయ్యానాయుడుకు, భోజన వసతి కల్పించిన నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీలో డివిజనల్ మేనేజర్‌గా పదవీ విరమణ పొందిన చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మిత్రులం దరికీ గతంలో స్నేహితులతో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకు న్నారు. చెన్నై నుండి వచ్చిన పిచ్చంద్రి పట్టుదండలతో సహచరులను సన్మానించారు. తమతో పాటు చదువుకొని ఉన్నత స్థానంలో ఉంటున్న వారు తమ సంబంధీకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించటం ఇతరిత్రా సహాయాలపై చర్చించుకున్నారు.



## విద్యానగర్‌లో బాలకృష్ణారెడ్డి 47వ వర్ధంతి

**కోట, మేజర్‌న్యూస్:** వాకాడు, విద్యానగర్‌లలో హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం ద్వారా ఎన్నో సంస్థలను నెలకొల్పిన విద్యాసంస్థల వ్యవస్థాపకుడు దివంగత పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి 47వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం కోట మండలం విద్యానగర్ ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌బికెఆర్ ఐఎస్టి ప్రాంగణంలో ఉన్న బాలకృష్ణారెడ్డి విగ్రహానికి ఇంజనీరింగ్ కళాశాల సంచాలకులు డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి, బోధనా, బోధనేతర సిబ్బంది పూలమాల వేసి నివాళులు అర్పించారు. విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతికి బాలకృష్ణారెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. ఈ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ముఖ్య కారణం ఈ విద్యాసంస్థలే అన్నారు. ఈ కళాశాలలో విద్యాభ్యసించిన విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారని తెలిపారు. నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి నేటి తరాలకు ఆదర్శం అని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్ ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలను రాష్ట్రంలోని టాప్ కళాశాలలో ఒకటిగా చేయడంలో ఎనలేని కృషి చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమములో అన్నీ విభాగధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





## మురికినీటి కాలువలు శుభ్రం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల గ్రామపంచాయతీ లోని కృష్ణమూర్తి కాలనీలో మురికినీటి కాలువలను పంచాయతీ కార్మికులు ఆదివారం శుభ్రం చేశారు. గత ఆరు నెలలుగా మురికి నీటి కాలువలను శుభ్రం చేయాలని గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. అయితే నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి దశరథ శేఖర్ రెడ్డి మురికినీటి కాలువలను ఆదివారం శుభ్రం చేయించారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో వీధి దీపాలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారు. వెంటనే గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## భయం గొలిపిన భీమ బకాసుర ముష్టియుద్ధం

### కార్యనిర్వహక గ్రామాల నుంచి బండి కుంభం సేకరణ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** లక్క గృహం నుంచి తప్పించుకున్న పాండవులు బ్రాహ్మణ వేషదారులై అడవులలో సంచరిస్తూ ఏక చక్రపురం అనే అగ్రహారంకు చేరుకున్నారు. అక్కడ భిక్షాటన చేస్తూ కాలం గడుపుతూ వచ్చారు. ఒకరోజు ఒక బ్రాహ్మణ కుటుంబం విలపిస్తుండగా కుంతీదేవి కారణం తెలుసుకుంది. ఆ గ్రామానికి సమీపాన ఉన్న అటవీ నుంచి రోజు ఓ రాక్షసుడు వచ్చి తన ఇష్టారాజ్యంగా దొరికిన వారిని దొరికినట్లు దొరికి పుచ్చుకొని తినేసేవాడని, ఇలా ఉండగా గ్రామం అంతా ఆ రాక్షసుడితో ఒక ఒప్పందం కుదుర్చుకుందని, దాని ప్రకారం ప్రతిరోజు ఒక ఇంటి నుంచి రెండు దున్నపోతులు బండెడు అన్నం ఒక మనిషి రాక్షసుడికి ఆహారంగా వెళ్లేవారని తెలుసుకుంది. ఆరోజు బ్రాహ్మణుల ఇంటి వంతు వచ్చిందని బ్రాహ్మణులు ఈ విషయంగా దుఃఖిస్తూ ఉండటం కుంతి చూసి తన కుమారుడు భీమున్ని రాక్షసునికి ఆహారంగా పంపుతానని చెప్పింది. యథాప్రకారంగా బండికి రెండు దున్నపోతుల కట్టి బండినిండా అన్నం వేసి భీమున్న బండితో పాటుగా పంపారు. భీముడు మార్గ మధ్యలోనే బండిలోని అన్నానంత తిని ఆలస్యంగా బక్కాసురుడు దగ్గరికి బండిని తోలుకొని వెళ్ళాడు. అప్పటికే ఆకలితో ఉగ్రుడై ఉన్న బసురుడు బండిలో అన్నం లేకపోవడానికి చూసి భీముని చంపి తినటానికి అతని పైకి దుమికాడు. భీముడు కూడా బక్కాసురుడితో తలపడ్డాడు ఇద్దరు మధ్య ముష్టి యుద్ధం జరిగింది చివరికి భీముని చేతిలో బకాసురుడు హతమయ్యాడు. ఇలాంటి పౌరాణిక సన్నివేశాలను ఆదివారం మధ్యాహ్నం హరికథ భాగవతారినణి జ్యోష్ణా చక్కగా గానం చేసి వినిపించారు. సాయంకాలం మహాభారత ఉత్సవాల నిర్వాహక గ్రామాల నుంచి భీముడు ఉత్సవ మూర్తిని, భీముడు వేషదారులను పంపి పలు ఎడ్లబండ్లతో అన్నాన్ని సేకరించి ఆలయం వద్దకు తీసుకొని వచ్చారు. డప్పుల శబ్దం చేస్తూ ఆలయం చుట్టూ మూడుసార్లు ప్రదక్షణ నిర్వహించారు.



# వైభవంగా భాషోత్సవ జాతీయ సదస్సు

**శ్రీస్వామి నారాయణ సంప్రదాయ శోధసంస్థానం అక్షరధామం అక్షర పురుషోత్తమ మండపంలో ద్వాదశ కలశ స్థాపన నిర్వహణ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీ, ఉత్కల పీఠం సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రస్థాన త్రయంలో ఆదివారం ఉదయం అక్షర పురుషోత్తమ మండపంలో ద్వాదశ కలశ స్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీస్వామి నారాయణ సంప్రదాయ అక్షరధామ అధ్యక్షులు పూజ్యశ్రీ సాదు భద్రేశ స్వామివారిచే దర్శన విభాగ అధ్యాపకులకు సన్మానం అక్షర పురుషోత్తమ మండపంలో ద్వాదశ కలశస్థాపన అద్వైత వేదాంత విభాగం అధ్యక్షులు ప్రొ.గణపతి భట్ ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం రుద్రఏకాదశి అనే వైదిక కార్యక్రమం కూడా నిర్వహించారు. అలాగే హెూమం, పూజా కార్యక్రమాలు ముగిసాయి. మధ్యాహ్నం నుంచి దర్శన అలంకార వేదిక అనే కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయంలో దర్శన విభాగ అధ్యాపకులకు సన్మానం, దర్శన శాస్త్రీయ విషయాలపై చర్చాగోష్టి చేపట్టారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ జిఎస్‌ఆర్ కృష్ణమూర్తి అధ్యక్షత వహించగా, శ్రీస్వామి నారాయణ సంప్రదాయ శోధసంస్థానం అక్షరధామం న్యూఢిల్లీ అధ్యక్షులు పూజ్యశ్రీ శ్రీసాదు భద్రేశ దాస స్వామి విచ్చేసి ఈ దర్శన శాస్త్రీయ విషయాలపై చర్చ గోష్టి చేసి, దర్శన విభాగ అధ్యాపకులను ప్రసస్తి పత్రములతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్‌గా ఉత్కల పీఠం డైరెక్టర్ డా.జ్ఞానరంజన పండా, విభాగధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



**సన్మాన గ్రహీతలు**

పరమాచార్య గురుకుల కేంద్ర డైరెక్టర్ డీన్ ప్రొ.వి.విష్ణుభట్టాచార్యులు, అద్వైత వేదాంత విభాగం అధ్యక్షులు ప్రొ.కె.గణపతి భట్, ద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ప్రొ.నారాయణ, ఐక్యుఏసి డైరెక్టర్ అద్వైత వేదాంత విభాగ ఆచార్యులు ప్రొ.సతీష కె.ఎస్, ఆగమ విభాగ్యపకులు డా.పి.టి.జి. రంగ రామనజచార్యులు, అద్వైత వేదాంత విభాగ అధ్యాపకులు డా.నాగరాజు భట్, డా.షిండే మనోజ్ అంగద్, యోగవిభాగ అధ్యక్షులు డా.తపన్ కుమార్ గడైలను సన్మానించారు.

# ఏఐ అమలుపై టీటీడీ మాజీ ఈఓ, మాజీ సీఎస్ కీలక వ్యాఖ్యలు

**తిరుమల, మేజర్ న్యూస్:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ విధానం ద్వారా రెండు మూడు గంటల్లో స్వామివారిని సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం అసంభవమని తెలిపారు ఏపీ మాజీ సిఎస్ ఎల్వి సుబ్రహ్మణ్యం. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో తిరుమల ఆలయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ఎల్వీ సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత పెంచాలని టీటీడీ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. భక్తులకు శ్రీవారి దర్శనాన్ని రెండు మూడు గంటల్లో చేయించడం అసంభవం అని ఆయన స్పష్టం చేశారు. ఎంత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఉపయోగించిన త్వరితగతిన స్వామివారి దర్శన భాగ్యం కల్పించడం కష్టతరమని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ విధానానికి స్వస్తి పలికి సామాన్య భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని టిటిడికి సూచనలు చేశారు.



# రూ 3.5కోట్లతో కనక నాంచారమ్మ దేవాలయం అభివృద్ధి

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పెద్దవంక గ్రామంలో నెలకొనయుండు కనక నాంచారమ్మ దేవాలయంలో ఆదివారం ఆడి-18 మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కనుక నాంచారమ్మ దేవాలయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సందర్శించి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఇప్పటికే కనకనాంచారమ్మ దేవాలయం పునః నిర్మాణం కొరకు కుప్పం ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ 3.5 కోట్లు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ ప్రతాప్, దివాకర్,నాయకులు భక్తులు పాల్గొన్నారు.





# పాలిటెక్నిక్ కళాశాలల్లో 5 నుంచి స్పాట్ అడ్మిషన్లు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలోని డాక్టర్ వైసీ జేమ్స్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగులు సీట్లకు ఈనెల 5వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగన్నాథరావు తెలిపారు. కళాశాలలోని మెకానికల్, ఎలక్ట్రానిక్స్ బ్రాంచిలకు ఎన్బీయే గుర్తింపును 2028 సంవత్సరం వరకు పొడించినట్లు పేర్కొన్నారు. స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పకుండా పదో తరగతి ఉత్తీర్ణులై, ఆంధ్రప్రదేశ్లో మాత్రమే విద్యను అభ్యసించి ఉండాలన్నారు.

ఆసక్తి కలిగిన విద్యార్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు జతల జిరాక్సు పత్రాలు, రెండు పాస్పోర్టు సైజ్ ఫొటోలు వెంట తీసుకు రావాలన్నారు. అలాగే ప్రవేశ రుసుం, ప్రాసెసింగ్ రుసుం స్పాట్ అడ్మిషన్ రోజునే చెల్లించాలన్నారు. ఇతర వివరాలకు తమ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# వైభవంగా దండుమారియమ్మ జాతర

**ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని దర్శించుకున్న టీడీపీ నేత జేబీ శ్రీనివాస్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కొర్లగుంట చంద్రశేఖర్ రెడ్డి కాలనీలోని దండు మారియమ్మ ఆలయంలో గంగ జాతర వైభవంగా జరిగింది. వేకువజాము అమ్మవారిని ప్రత్యేక సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం నుంచే స్థానిక మహిళలు, కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకుని పొంగళ్లును నైవేద్యంగా సమర్పించి అంబళ్లు పోసి ప్రత్యేక అలంకరణలో కొలువు దీరిన దండు మారియమ్మను భక్తులు దర్శించుకుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ హాజరై ప్రత్యేక అలంకరణలో కొలువైన దండు మారియమ్మ ను దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి దర్శన్ ఏర్పా ట్లు చేశారు. సాయంత్రం ప్రత్యేక పల్లకిలో అమ్మవారిని కొలువు తీర్చి పురవీధులలో ఊరేగించారు. భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు అందించి దర్శించుకుని పూజించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ, మునుస్వామి, ఎలుమలై రెడ్డి, గోపి దశరథ్, స్థానిక యువత భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# మోడి ప్రతి పక్షాలను లెక్క చేయడు.. కాని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటే భయం..




## జాతీయ కార్యదర్శి నారాయణ

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు జిల్లా ద్వితీయ మహాసభలు ఆదివారం ఘనంగా నిర్వహిచారు. ఈ మహా సభలకు ముఖ్య అతిది లుగా జాతీయ కార్యదర్శి క్రామ్రైడ్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రజా స్వా మ్యాన్ని ద్వంసం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అంతే కాకుండ భారత దేశంలో జరిగే ఎన్నికలు ప్రజా స్వా మ్య పద్దితిలో జరుగ కుండ ఎన్నికల కమీషన్ ప్రధాని చెప్పినట్లు పని చేస్తుందని అన్నారు. మోడికి ప్రతి పక్షాలను లెక్క చేయడం లేదు. కాని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటే భయ పడతారని ఎద్దేవ చేశారు. బిజేపి పరిపాలన లో కార్మికుల హక్కులను కాలరాస్తూ దేశంలో నియంత పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ మహా సభలు అంతర్జాతీయలో గుర్తింపు ఉన్న శ్రీ హరి



కోట . అటు శ్రీ సిటీ మధ్యన సభలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. జాతీయ మహాసభలు సెప్టెంబర్ 17 న జరిగే మహా సభల ఉద్యేశ్యం దేశం లోని దారిద్యాన్ని ఎలా నిర్మూలించాలి, అదే విధంగా మత సామరస్యాన్ని ఎలా కాపాడు కోవాలి అన్న దాని పై జరుగుతుందని అన్నారు. అంతే కాకుండ మోడి. రాజకీయం అంతా కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టడమే ఆయన ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయుకులు కార్యకర్తలు పాల్గొని మహా సభలను విజియ వంతం చేశారు.

### నేడే కార్వేటి నగరం మండలానికి

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాక



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం కేశవ కుప్పం పంచాయతీ పసలవాని మిట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయాన్ని ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ మరియు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డా. వి.యం. థామస్ హాజరవుతారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9:00 గంటలకు కార్వేటినగరం మండలంలోని పసలవానిమిట్ట గ్రామంలో శ్రీ ఆర్మేనీ గంగమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, అనంతరం ఈడిగపల్లి గ్రామంలో గ్రామ ఆరోగ్య క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు అది సంఖ్యలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

### జిల్లా హెచ్‌ఎంల అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,

## మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు సన్మానం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ చెందిన తిరుపతి జిల్లా ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోనసముద్రం వేణుగోపాల్ రెడ్డిని, మరియు బాలయ్య పల్లి మండల విద్యాశాఖ అధికారిగా గాజుల నాగేశ్వరరావు నియమితులవడంతో వారిని కార్వేటినగరం చెందిన ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిన్ని పదవులు అలంకరించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్రి శేఖర్, ఉపాధ్యాయలు గోపీనాథ్, వెంకటేష్ య్యా, మునిరాజు,పయణి, రిటైర్డ్ ఉపాధ్యాయులు మురహరి, దేవయ్య పాల్గొన్నారు.

## పాపా నాయుడు పేట తిరుణాలలో పటిష్టమైన బందోబస్తు

**ఏర్పేడు మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం పాపానాయుడుపేట గ్రామంలో రేణిగుంట డి.ఎస్.పి ఆధ్వర్యంలో రేణిగుంట సీఐ, గాజులమండెం సిఐ, ఎస్ ఐ లు, ట్రైనీ ఎస్సై లు, సిబ్బందితో కలిసి శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు గురించి గ్రామంలో కవాతు పోలీసు సిబ్బంది నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలను మరియు దేవాలయ ధర్మకర్త సభ్యులతో చర్చించి వారికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పేడు సీఐ శ్రీకాంత్ రెడ్డి. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### అనారోగ్యాలతో గ్రామ ప్రజలు..

## కాలుష్యపు కోరల్లో కొత్త కండ్రిక గ్రామం



**ఏర్పేడు మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం మేర్లపాక పంచాయతీ పరిధిలో ఉన్న పుష్పత్ కర్మగారం నందు విపరీతమైన కాలుష్యం ఫ్యాక్టరీ నుంచి వదిలి వేస్తున్నారు. ఈ కాలుష్యం కోరల్లో కొత్త కండ్రిక గ్రామం అలాగే చుట్టు పక్కల చాలా గ్రామాలు పుష్పత్ కర్మాగారం నుంచి వెలువడే దుమ్ముతో కూడినటువంటి పొగతో గ్రామంలొ ఇళ్ళ మొత్తం నిండిపోతుంది. పైగా దీనివలన లో త్రాగునీరు కలుషితం అయ్యి దాని వలన అనేక రకాల తెలియని అనారోగ్య సమస్యలను గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్నారు ఇది ఇలాగే ఉంటే అంతుచిక్కని రోగాలతో ప్రాణం నష్టం కలిగే అవకాశం ఉందని ఇప్పటికైనా సంబంధించిన అధికారులు, నాయకులు స్పందించి సంబంధిత కర్మకారాన్ని పై కాలుష్యాన్ని నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాలు వారు కోరుతున్నారు.

### వేణుగోపాల స్వామి ఆలయంలో

## 8న వరలక్ష్మీ వ్రతం

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో 8న వరలక్ష్మి వ్రతం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో వరలక్ష్మి వ్రతం హాజరయ్యే దంపతులు 500 రూపాయలు చెల్లించి వ్రతంలో పాల్గొనాలన్నారు. అదేవిధంగా 6,7,8, తేదీలలో తెప్పోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరో తేదీన శ్రీరామచంద్రుని ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు, మరియు స్వామివారి పుష్కరిలో తెప్పోత్సవం,7,8 సంతాన వేణుగోపాల స్వామి ఉత్సవమూర్తులు తెప్పలపై విహరించనున్నారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆలయ అధికారి తెలిపారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు




**ఎస్‌ఆర్‌పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం, గంగమ్మ గుడి దేవస్థానంలో వెలసిన శ్రీ ఆరిమాని గంగమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు శివ ప్రసాద్, విజయలక్ష్మి, దంపతులు, తులసి రామ్ శివగామి, తమ మొక్కుబడులను తీర్చుకున్నారు అక్కడ వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకటాచలపతి, సభ్యులు వెంకట రమణ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల స్నేహితుల దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** 1983-84 బ్యాచ్ నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవం రోజున ఓ ప్రైవేట్ హోటల్లో ఆదివారం అపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కలుసుకొని పాత స్మృతులను మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఉల్లాసంగా గడిపారు. 42 ఏళ్ల తర్వాత కలుసుకోవడం కొందరికి ఉద్విగ్నంగా మారింది. పూర్వ విద్యార్థుల సంఘం తరఫున కందారపు మురళి, కేవల్ వర్మలు ప్రతి ఏడాది స్నేహితుల దినోత్సవాన్ని తిరుపతిలో నిర్వహిస్తున్నారు. దీనికి సుదూర ప్రాంతాలలోని మిత్రులు కలవడంతో ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇందులో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కందారపు మురళి, ప్రధాన



కార్యదర్శి కే లోకేశ్వర్ వర్మ, పగడాల అర్జున్, ఆర్ఆర్ శ్రీనివాస్, జయచంద్ర, శ్రీనివాసులు, సుబ్బారావు, రమేష్, సుబ్రహ్మణ్యం, మన్నేపల్లి బాలకృష్ణ, కందారపు సురేంద్ర, బివి రాయ్, ముని, చంద్రమౌళి, చెంగయ్య, గురుమూర్తి, గిరి,బాల, శేఖర్ రాజు,శ్రీనివాస్, ఉమా, క్రిష్ణయ్యలు పాల్గొన్నారు.

## ఆరిమేని గంగమ్మ ఆలయంలో పూజలు

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మండలం కేశవ కుప్పం పంచాయతీ పసలవాని మిట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయం ఆరిమేను గంగమ్మ ఆలయంలో కుంభాభిషేకంలో భాగంగా ఉదయం ఆలయంలో వేద పారాయణం పాత కాలచనా చండీ హెూమం, పూర్ణాహుతి, దీక్ష హెూమం ప్రాణ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## రాచగున్నేరి చెరువు కట్టపై ఆక్రమణల తొలగింపు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని రాచగున్నేరి చెరువు కట్టపై కొందరు





ఆక్రమించి షెడ్డులు వేసి అద్దెలకు ఇవ్వడం పరిపాటిగా మారింది. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు ఆదివారం రోడ్డు పొడవునా చెరువు కట్ట పై ఉన్న ఆక్రమణలను తొలగించారు. చెరువులో వేసిన పైపులను హిటాచ్ సాయంతో తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఆక్రమణలు తొలగించడంతో రోడ్డుపై రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయినట్లు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శంకర్ నేత్రాలయ శిబిరానికి విశేష స్పందన

**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ వారి సహకారంతో ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు పురుషులు 55 మందికీ కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో 34 మంది ఆపరేషన్ల కొరకు ఎంపిక చేసినట్లు డాక్టర్ మురళి తెలిపారు. వీరందరికీ సోమవారం సాయంకాలం ప్రత్యేక బస్సులు చెన్నై శంకర్ నేత్రాలయ మునకు తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించి తిరిగి వారి స్వస్థలాలకు పంపడం జరుగుతుంద న్నారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారు ఆధార్ కార్డు జిరాక్స్ తట్టా దుప్పటి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ ప్రభ, కార్యదర్శి రామచంద్రారెడ్డి, నెంబర్లు ఏరు గుత్తి బాలాజీ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్సీపి బీసీ సెల్ అధ్యక్షులుగా ఏకాంబరం

**పలమనేరు మేజర్‌న్యూస్:**

రూరల్‌మండలంలోని సముద్ర పల్లి గ్రామానికి చెందిన వైయస్సార్సీపి వైస్ సర్పంచ్ ఏకాంబరమును వైయస్సార్సీపి పార్టీ నియమించినందుకు రాష్ట్ర మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డికి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డికీ, పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డికి, పలమనేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ కు, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులకు,పలమనేరు రూరల్ జడ్పిటిసి మల్లికా రంగనాథంకు, రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడుకు, ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు.



## కలెక్టర్‌ను కలిసిన తెదేపా నాయకులు

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్‌ను మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని రైతులకు జీలగలు 10 టన్ లు కావాలని కలెక్టర్ ను కోరగా వారు అంగీకరించడంతో తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.అయన వెంట మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, మదన్ మోహన్ నాయుడు, నేలవల్లి సిద్దులయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

## నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా బాలసుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నిక

**పలమనేరు మేజర్‌న్యూస్:**

పలమనేరు ఎన్జీవో హెూంలో తాలూకా పరిధిలోని నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. తాలూకా కార్యవర్గ ఎన్నికలు నిర్వహించగా అన్ని పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఎన్నికైన వారిలో అధ్యక్షుడుగా పి.బి.బాలసుబ్రమణ్యం, గౌరవాధ్యక్షులుగా సాంబయ్య, కార్యదర్శిగా పి.రవి, కోశాధికారిగా జి.రఘు, ఉపాధ్యక్షులుగా డి.అనిత, పి.పురుషోత్తం,సంయుక్త కార్యదర్శిగా హరీష్, ప్రచార కార్యదర్శిగా గురుమూర్తి ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గాన్ని పూలమాలలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎన్జీవో సంఘ అధ్యక్షుడు ఆనందబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన సమస్యలైన పిఆర్సీ ఐ.ఆర్. డిఏ, సరెండర్ లీవ్ తదితర సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అలాగే గుడియాత్తం రోడ్ నందు మైన్స్ కార్యాలయం ప్రక్కన ఉన్న సంఘ ఖాళీ స్థలంలో సంఘం కార్యాలయ భవనం నిర్మాణానికి తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, జిల్లా గౌరవాధ్యక్షుడు పి.హరికృష్ణ, ఎన్జీవో మేనేజర్ నారాయణ తదితరులు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న ప్రభుత్వం : ఎస్ఎఫ్ఐ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పాఠశాలలలో రాజకీయ, అనధికార ప్రైవేటు వ్యక్తులు ప్రవేశం నిషేధమని కేవలం తల్లిదండ్రులు, ఎస్ఎంసిలు మాత్రమే ప్రవేశమని ప్రభుత్వం ప్రత్యేక జీవో తేవడం విద్యార్థులు ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ విమర్శించారు. విద్యార్థులు హక్కులు కాలరాసే విధంగా ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని ఆదివారం ఎంఆర్ పల్లి దండు మార్చు వద్ద జీవో కాపీలను ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు దగ్ధం చేశారు. పాఠశాల స్థాయిలో నుంచే విద్యార్థులు ఎన్నికల నిర్వహించి దేశ భవిష్యత్తు నిర్మించే శక్తులుగా కేరళ రాష్ట్రంలో జరుగుతుంటే రాష్ట్రంలో మాత్రం విద్యార్థులను పక్కదారి పట్టించే విధంగా జీవో తీసుకురావడం సిగ్గుచేటుఅని ప్రసన్న కుమార్ మండిపడ్డారు. పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం ఎన్నికల గురించి చదువు తాం కానీ విద్యార్థులకు ప్రజాస్వామ్యం ఎన్నికలు వారి సమస్యలు పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలను అడ్డుకోవడం సిగ్గు మాలిన చర్యని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి అన్నారు. జీవోను వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో విద్యార్థి సంఘాలను కలుపుకొని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, జిల్లా ఉపాధ్యక్షలు అశోక్, వినోద్, తేజ, జిల్లా సహాయ కార్యదర్శిలు ఉమేష్, రమణ, వీరేష్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## ది యంగ్ మెన్ రిక్రియోషన్ క్లబ్ అధ్యక్షుడుగా దేవాడి

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న ది. యంగ్ మెన్ రిక్రి యోషన్ క్లబ్ నిర్మించి 50 సం సందర్భంగా స్వర్ణోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మా జీ ఎమ్. ఎల్సి, బీజేపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణ రెడ్డి, మాజీ పార్లమెంట్ అండ్ మాజీ శాశన సభ్యులు నెలవల సుబ్రమణ్యం, పాల్గొన్నారు. అనంతరం ది. యంగ్ మెన్ క్లబ్ అధ్యక్షులుగా దేవారెడ్డి సుదాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ క్లబ్ నిర్మాత, దర్శకుడు గా సీనియర్ న్యాయ వాది మాజీ చెంగాళ్ళమ్మ దేవ స్థానం చైర్మన్ బద్దె పూడి వేణు గోపాల్ రెడ్డి 1975 సం “ఆగష్టు 2న నిర్మించారన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సజావుగా సాగుతుందని అన్నారు. ఈ క్లబ్‌లో చదువు కోవడానికి అనేక రకాల పుస్తకాలు, ఆడు కోవడానికి కావలసి సామగ్రి ఉంటుందన్నారు. ఇక్కడ కు వచ్చే వారు కామన్ పీజు చెల్లించాలని తెలిపారు. వచ్చే అర కొర సోమ్ము తో అన్న దాన కార్యక్రమాలు, విద్యార్దులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మెంబర్లు తన్నీరు శేషగిరి రావు,బీ జె పి, నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ఆదినారాయణరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



